ప్రజాశక్తి
మంగళవారం 23 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ప్రతి అడుగూ..ప్రజల కోసమే..!

- నగర అభివృద్ధిలో సిపిఎందే కీలకపాత్ర
- నేడు మూలం రమేష్ నామినేషన్
- భారీ ప్రదర్శన

సిపిఎం పోరాట ఫలితంగా ఏర్పడి అభివృద్ధి చెందుతున్న సుందరయ్య కాలనీ

నెల్లూరు జిల్లాతోనూ, ప్రధానంగా నగరంతో సిపిఎంకు ప్రత్యేక అనుబంధం ఉంది.. ప్రజల కోసం ప్రతి అడుగూ వేస్తున్నారు.. నగరంలో జరిగిన ప్రతి అభివృద్ధిలో సిపిఎం కీలకంగా వ్యవహరించింది. అధికారపార్టీలు చేసినా వాటిని పోరాడి సాధించింది మాత్రం సిపిఎందేనని ప్రజలు గట్టిగా నమ్ముతారు. సిపిఎం అభ్యర్థిగా పోటీచేస్తున్న మూలం రమేష్ ఈ పోరాటాల్లో ముందుభాగాన నిలిచారు. నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు..

మూలం రమేష్

ప్రజాశక్తి – నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరానికి ఎర్రజెండాకు విడతీయరాని బంధం. ప్రజా పోరాటాల ద్వార ప్రజలు అనేక హక్కులు, సదుపాయాలు కల్పించింది. ఇంటి స్థలాల కోసం జరిపిన పోరాటం సుమారు 20 వేల మంది ప్రజలకు ఇంటి స్థలాలు అందాయంటే సిపిఎంనే కారణం, నగర శివారు ప్రాంతాల్లో ఉన్న సుందరయ్య కాలనీ, చలపతి, చెంచయ్య నగర్, టైలర్స్ కాలనీ, మాలకొండారెడ్డినగర్, జక్కా వెంకయ్యనగర్, సుందరయ్య నగర్ ఈ ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు నివాసాలున్నాయంటే సిపిఎం నిర్వ హించిన పోరాట ఫలితమే అంటే అతిశయోక్తి కాదు.. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇంటి స్థలాల పోరాటం ఉధృతంగా సాగింది. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు పెట్టించుకున్నారు. జైళ్లకు వెళ్లారు. రోజు వేలాది మందితో సిపిఎం నిర్వహించిన పోరా ట ఫలితంగా కొత్తూరులోని వైఎస్‌నగర్‌లో 5,600 మందికి ఇంటి స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇక్కడ 20 వేల మంది ప్రజలు నివాసముంటున్నారు. టిడిపి ప్రభుత్వ సమయంలోనూ ఇళ్ళు, ఇంటి స్థలాల ఉద్యమం సాగింది. అటు తరువాత ఎన్‌టిఆర్ హౌసింగ్ నిర్మించారు. ప్రభుత్వం పనిచేసినా వాటిని సాధించింది మాత్రం ఎర్రజెండానే.. విజయమహల్ గేట్ వద్ద, రైల్వే లైన్ దాటడానికి ప్రజలు రోజు ఇబ్బందులు పడేవారు. ఎందరో రైలు కింద పని చనిపోయారు. బాక్స్‌టైప్ బ్రిడ్జి నిర్మాణం చేయాలంటూ సిపిఎం సుదీర్ఘ పోరాటం చేసిన ఫలితంగా అక్కడ బాక్స్‌టైప్ బ్రిడ్జి వచ్చింది. ఇది ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారు. ఇంటి పన్నులు, విద్యుత్ ఛార్జీల పెంచిన సమయంలోనూ, దోమలు నివారించాలని ఆందోళన చేసిన డ్రెయినేజీ వ్యవస్థ బాగుపడడానికి కృషిచేశారు. మంచినీటి కోసం, మతసామరస్యం సాధించడానికి ఒక్కటేమిటి నెల్లూరు నగరంలో జరిగిన ప్రతి అభివృద్ధిలో సిపిఎం కీలకంగా వ్యవహరించిన విషయం ప్రజలకు ▶ 2లో

'పది' ఫలితాల్లో 15వ స్థానం..

88.17 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పది ఫలితాల్లో జిల్లాకు 15వ స్థానం దక్కింది. మార్చి 18వ తేది నుంచి 30వ తేది వరకు జరిగిన ఈ పరీక్షలకు జిల్లాకు చెందిన 13,926 మంది బాలురు,13862 మంది బాలికలు మొత్తం 27,788 మంది హాజరయ్యారు. పరీక్షలు పూర్తయిన తర్వాత మూల్యాంఖన కార్యక్రమాన్ని విద్యాశాఖ అధికారులు పక్కాగా నిర్వహించారు. పది పరీక్షలు పూర్తయిన నెల రోజుల్లోగా ఫలితాలను ప్రకటించారు. 12,003 మంది బాలురు, 12,497 మంది బాలికలు మొత్తం 24,500 మంది ఉత్తీర్ణత సాధించారు. కాగా బాలురు 86.19 శాతం, బాలికలు 90.15 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం పది పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం 88.17 శాతంతో రాష్ట్రంలో 15వ స్థానంలో జిల్లా నిలిచిందని విద్యా శాఖాధికారులు ప్రకటించారు. కావలిలోని నలంద విద్యా సంస్థలకు చెందిన గుణపాటి ధనుష్క 596 మార్కులు సాధించారు. కావలి పాతూరులోని శ్రీ చైతన్య విద్యార్థిని సిహెచ్ చాతుర్య 596 మార్కులు సాధించారు. వీరిద్దరూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచారు. రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించారు.

596 మార్కులు సాధించిన కావలిలోని నలంద విద్యార్థిని ధనుష్కను అభినందిస్తున్న దృశ్యం

తనిఖీలు ముమ్మరం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులు, ఇతర ప్రధాన మార్గాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని, చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని కలెక్టర్ ఎం. హరినారాయణన్ అది . కారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాత్రివేళల్లో కూడా తనిఖీలను ముమ్మరంగా చేపట్టి అక్రమంగా రవాణా అవుతున్న వాటిని సీజ్ చేయాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డిఆర్ఒ లవన్న, నోడల్ అధికారులు బాపిరెడ్డి, పద్మావతి, కన్నమ నాయుడు ఉన్నారు.

చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు..

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పలు చెక్ పోస్ట్ లను ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. సోమ వారం సాలుచింతల, వెంకటేశ్వరపురం, మెడికవర్ హాస్పిటల్ ప్రాంతాల వద్ద ఉన్నచెక్ పోస్టులను సందర్శించారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ ను ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత పోలీసు స్టేషన్ పరిధులు, భౌగోళిక స్థితిగతులు , క్రిటికల్ పోలింగు స్టేషన్లు, తాజా పరిస్థితులు, తదితర వివరాలను పోలీసు స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మాగుంట విజయబాబు మృతి ▶ 8లో

ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు ▶ 2లో

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం ▶ 7లో

నేడు 'ఇంటూరి' నామినేషన్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ అందజే యనున్నారు. టిడిపి కార్యాలయం నుంచి భారీ ర్యాలీ చేపట్టనున్నారు. అంకమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం నాగేశ్వరరావు ర్యాలీగా బయలుదేరుతారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఇతర నాయకులు హాజరు కానున్నారు. మరోవైపు నామినేషన్ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది తరలివచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఇంటూరి నాగేశ్వరరావు
టిడిపి కూటమి అభ్యర్థి , కందుకూరు

24న 'బుర్రా' నామినేషన్

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 24వ తేదీ కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా తాను నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 24వ తేదీ ఉదయం 9 గంటల నుండి 11 గంటల లోపు నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో వైసిపి నాయకులు షేక్ రఫీ ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

నామినేషన్ల జోరు..!

నాలుగో రోజు 32 మంది 44 సెట్లు దాఖలు - ప్రముఖుల ర్యాలీలు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నాలుగో రోజు వైసిపి, టిడిపి, ఇండిపెండెంట్ అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. మండుటెండలను లెక్కచేయకుండా భారీగా ర్యాలీలు నిర్వహించారు. ప్రముఖులందరూ సోమవారం రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు.టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పి. నారాయణ, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఉన్నారు. ఒక్కరోజు 32 మంది అభ్యర్థులు 44 సెట్లు దాఖలు చేశారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నాలుగో రోజు సోమవారం జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీగా నామినేషన్ దాఖలు చేశారు. టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన నివాసం నుంచి బయల్దేరి కలెక్టరేట్‌లో నిరాడంబరంగా రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిడిపి నేత అబ్దుల్ అజీజ్, రూప్‌కుమార్‌యాదవ్ వెంటరాగ ఎన్నికల అధికారి హరినారాయణన్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఇండిపెండెంట్‌గా కొప్పోలు రఘు ఒక సెట్ నామినేషన్ వేశారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సర్వేపల్లి నుంచి వైసిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. వెంకటాచలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాకాణి రెండు సెట్లు దాఖలు చేశారు. ఆయన కుమార్తె పూజిత వైసిపి డమ్మీ అభ్యర్థి గా రెండు సెట్లు ▶ 2లో

నామినేషన్ దాఖలు చేస్తున్న నెల్లూరు టిడిపి కూటమి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నామినేషన్ దాఖలు చేస్తున్న సర్వేపల్లి వైసిపి అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రతి అడుగూ.. ప్రజల కోసమే..!

మొదటి పేజీ తరువాయి

తెలిసిందే. శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజ్, మంచినీరు ,విద్యుత్ కల్పనకూ పోరాడారు. మొత్తం ఉద్యమంలో కార్పొరేటర్‌గా మూలం రమేష్ నిర్వహించిన పాత్ర గొప్పగా చెప్పొచ్చు,. సిపిఎం పోరాటాలు ఎంత చెప్పినా తక్కువే. ఒక్కరోజులో చెప్పే పరిస్థితి లేదు. ప్రజల కోసం నిరంతరం పోరాటం సాగిస్తున్న సిపిఎం నగరం నుంచి ఇండియా బ్లాక్ మద్దతుతో మూలం రమేష్‌ను రంగంలోకి దింపింది..

నేడు రమేష్ నామినేషన్..!

భారీ ర్యాలీ

ఇండియా బ్లాక్ మద్దతుతో నెల్లూరు సిటి సిపిఎం అభ్యర్థిగా మూలం రమేష్ నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 9 గంటలకు స్థానిక ఎబిఎం కాంపౌండ్ వద్ద సభ నిర్వహించి, అక్కడ నుంచి భారీ ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంటారు. అక్కడ మాల వేసి, అక్కడ నుంచి కొద్దిమంది కార్పొరేషన్ కార్యాలయం వద్దకు వెళ్లి రమేష్ నామినేషన్ దాఖలు చేస్తారు. కార్యక్రమంలో పాల్గొనడానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కె. రాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, తదితరులు పాల్గొననున్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు:1,2,18,19,23,24,25,26,29,32,33 డివి జన్లల్లో, ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలోని ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాల యంలో భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని భగత్‌సింగ్, రాజ్‌గురు, రాజుగురు సుఖదేవ్‌ల చిత్రపటాలకు డివైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డివైఎఫ్ఐ రూరల్ కన్వీనర్ చైతన్య మాజీ డివైఎఫ్ఐ నాయకులు కొండా ప్రసాద్ ,బత్తల కష్ణయ్య , అజీజ్ , సిఐటి యు నాయకులు సంపత్ కుమార్, కట్టా సుబ్రహ్మణ్యం ,ఎస్.కె కాలేషా, సుధీర్ ,కష్ణమూర్తి , రఫీ అహ్మద్, ఎస్కే ఖలీల్ , షంషాద్, రూరల్ కమిటీ సభ్యులు మాలకొండయ్య, ఎస్.కె ఖలీల్ , నిపోబాషా , మాల్యాద్రి , బాజావాలి, ఇక్బాల్ ఉన్నారు.

భూమిని కాపాడుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : గాంధీనగర్ ప్రాంతంలోని మహిళా ప్రాంగణంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్టు, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం (వరల్డ్ ఎర్త్ డే) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళ ప్రాంగణం మేనేజర్ కె.మాధవి పాల్గొని మాట్లాడారు. భూమిని కాపాడుకుంటేనే మానవ మనుగడ ఉనికిలో ఉంటుందన్నారు. పి.హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, నవ్యాంధ్ర రచయితల సంఘం కార్యదర్శి రాఘవేంద్ర శేఖర్, వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జె.వసుంధర, పి.హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు ఉన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు పామూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో టిడిపిని వీడి వైసిపిలో పలువురు చేరారు. ఉలవపాడు మండలం చాకిచెర్ల గ్రామంలోని శ్రీరాంపురం ఎస్టీ నాయకులను ఉద్దేశించి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. జగనన్న అందిస్తున్న సుపరిపాలనలో ఎస్‌టి కుటుంబాలు ఎంతో ప్రయోజనాలు పొందాయన్నారు. పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో కొమరగిరి దుర్గయ్య యాదగిరి నాగరాజు పొన్నూరు గంగులు కట్ట పార్వతి పొన్నూరు వెంకాయమ్మ చౌటూరి వెంకటరమణ ఇండ్ల అంజలి మల్లారపు ముత్యాలమ్మ వాసు వరప్రసాద్ నవీను బాలాజీ జయంతు చందు వాయల సురేషు తులిపీ తిరుపతయ్య తులిపి యాదగిరి చిన్నమ్మ గారి చంద్రయ్య కటారి శ్రీనివాసులు జి సురేష్ మురళి రంగమ్మ ఉన్నారు.

'బుర్రా'కు ఎంఆర్‌పిఎస్ మద్దతు

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలో జరగ నున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌కు మద్దతు తెలియజేస్తున్నట్లు ఎంఎఆర్‌పిఎస్ జిల్లా నియోజకవర్గ స్థాయి నాయకులు తెలిపారు. సోమవారం పామూరు రోడ్డులోని వైసిపి కార్యాల యంలో జరిగిన ఓ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు తమ మద్దతు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు ఉరుసు పాటి బ్రహ్మయ్య మాదిగ పిలుపుమేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. బుర్రా మధు సూదన్ యాదవ్ మాట్లాడుతూ జాతి ప్రయోజనాల కోసం పనిచేస్తున్న మీలాంటి వారందరితోటి కలిసి పని చేయటం సంతోషకరంగా ఉందన్నారు. బుర్రాను కలిసినవారిలో జిల్లా కన్వీనర్ అత్యాల శరత్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌడ పేరు

బుర్రాకు మద్దతు తెలుపుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

కష్ణ మాదిగ, గుడ్లూరు మండల ఇన్చార్జి గౌడ పేరు దానియేలు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాడిపర్తి రమేష్ మాదిగ, గడ్డం బుజ్జి బాబు మాదిగ, తాటిపర్తి మాధవ, గాలి ప్రేమ్ కుమార్, గౌడ పేరు రాజేష్, గాలి అనిల్, గౌడు పేరు రారాజు, పాలిచర్ల మహేంద్ర పాలిచర్ల రాజు ఉన్నారు.

'ఎస్ఇబి' స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరు జిల్లా స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ బ్యూరో అసిస్టెంట్ కమిషనర్ పి దయసాగర్ కందుకూరు ఎస్ఇబి స్టేషన్ ను సోమవారం ఆకస్మికంగా సందర్శిం చారు. రికార్డులు తనిఖీ చేసి ఇప్పటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఉలవపాడు :ఉలవపాడులో టిడిపి కందుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పర్యటన సోమవారం సాగింది. ఉలవపాడుతోపాటు మండలం లోని అన్ని గ్రామాల నుంచి జనం తరలివచ్చారు. ఆయన్ను గుర్రంపై ఊరేగించారు. ఉలవపాడు పార్టీ కార్యాల యం దగ్గర జరిగిన ఈ కార్యక్రమంలో ఉలవపాడు, మన్నేటికోట, రామాయపట్నం, కరేడు పంచాయతీల నుంచి పలు వర్గాలకు చెందిన వందలమంది ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. ఉలవపాడుకు చెందిన వైసిపి ముఖ్య నేత షేక్ జిలాని, ఎస్ఎం బాషా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు పార్టీలో చేరాయి. మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, ఎంపిటీసీ దార్ల యలమందమ్మ, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి ఉన్నారు.

కందుకూరు :వలేటివారిపాలెం మండలం, సింగమనేనిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పలువురు సోమవారం కందుకూరు నియోజకవర్గ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. కట్టా వెంకటేశ్వర్లు,తిరు మలరావు, మధు, యరమాల మహేష్, తోటతోటి రాజేష్, రాగి మల్లికార్జున, ఏడు కొండలు టిడిపి కండువాలు కప్పుకున్నారు. గ్రామ నాయకులు బత్తిన మాల్యాద్రి, గుర్రం లక్ష్మీనారాయణ, వైస్ సర్పంచ్ యరమాల కొండయ్య, కట్టా లక్ష్మయ్య, శ్రీనివాసులు ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు.

లింగసముద్రం : మండలంలోని తిమ్మారెడ్డి పాలెంలో టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌సి కాలనీకు చెందిన 25 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. ఇన్నాళ్లు వైసిపికి అండగా నిలిచిన

ఇంటూరిని సన్మానిస్తున్న దృశ్యం

ఎస్‌సి కాలనీవాసులు సోమవారం టిడిపికి మద్దతు ప్రకటించారు.కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకొని టిడిపిలో చేరారు. కాకి ప్రసాదు, తిరుపాలు, గుంటుపల్లి జామేష్, పౌలు, యెహోషువా, డేవిడ్,డొక్కా సైమన్, బాబు,అంద్రా ప్రసాదు, మరికొందరు పార్టీలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశంరెడ్డి మధు,పార్టీ నాయకులు పోలిమేర నాగిరెడ్డి, నీలం బ్రహ్మారెడ్డి, వరికూటి ప్రసాదు, పొలిమేర పెద్దిరెడ్డి, కొండ్రెడ్డి మాల్యాద్రి, రామన మాల్యాద్రి, గంగిరెడ్డి వెంకటేశ్వర్లు, గజ్జి వెంకటేశ్వర్లు, పూరిమిట్ల మాల్యాద్రి, మూలే చినకోటేశ్వరరావు, మద్దు బాలు, జడ అబ్రహం, అంద్రా ప్రసాదు, వెన్నపూస వెంకటేశ్వర్లు, శ్రీను కేశంరెడ్డి మాలకొండారెడ్డి ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా మొదటి దశ నిర్మాణం పూర్తయింది. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలు అందజేస్తున్నారు. సోమవారం కందుకూరు నివాసి విజ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఘట్టమనేని హరిబాబు రూ 25,000లు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మంచిరాజు మురళి మోహన్‌కు అందజేశారు. అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు. విజ్ఞాన్ విహార్ స్కూల్ ప్రిన్సిపాల్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోత్సాహక బహుమతులకు దరఖాస్తులు ఆహ్వానం

కందుకూరు :ఇంటర్మీడియట్‌లో 800 పైన. పదిలో తరగతిలో500 మార్కులు సాధించిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని విద్యార్థులకు ప్రోత్సహ క బహుమతులు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి తెలిపారు. ఈనెల 30 తేదీ నాటికి ధరఖాస్తులు పంపించాలన్నారు.

ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థిగా సయ్యద్ గౌస్ మొహిద్దీన్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ విద్యాధర్‌కి గౌస్ మొహిద్దీన్ తన నామినేషన్ పత్రాలను అందజేశారు. కందుకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి సిపిఎం ,సిపిఐ, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయా పార్టీల జెండాలు చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుకూరు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతరబోయిన నరేష్, సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు ,జివిబి కుమార్,ఎస్ఎ గౌస్,ఎస్‌కె మున్వర్ సుల్తాన్, సిపిఐ నాయకులు పి మాలకొండయ్య ,ఆర్ వెంకయ్య ,బి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న గౌస్ మొహిద్దీన్

నామినేషన్ల జోరు..!

మొదటి పేజీ తరువాయి

వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ సిపి అభ్యర్థులుగా బుర్రా మధుసూదన్‌యాదవ్, తాడికొండ రాంబాబు ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి విద్యాధరికి అందజేశారు. ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అందజేశారు. వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆదాల ప్రభాకర్ రెడ్డి వైసిపి అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మలోలకు అందించారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా పొంగూరు నారాయణ, పొంగూరు రమాదేవి, వైసిపి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తరపున పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఒక సెట్టు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వికాస్‌కు అందజేశారు. ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కాకర్ల సురేష్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్‌కు అందజేశారు. కందుకూరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎస్‌కె గౌస్‌మొహిద్దీన్ ఒక సెట్, ఇండిపె ండెంట్‌గా పి. హరిబాబు, వైసిపి డమ్మీ అభ్యర్థిగా టి. రాంబాబు నామినేషన్ దాఖలు చేశారు. కావలిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పసుపులేటి సుధాకర్, పసుపులేటి సుగుణ, జయభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా ఎం. నరేంద్ర, ఇండిపెండెంట్‌గా ఆర్ వెంకటసుబ్బారావు, ఎ. హరిప్రసాద్‌రావు నామి నేషన్ వేశారు. ఆత్మకూరు నుంచి ఇంటిపెంటెండ్‌గా డి. రామనారాయణరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కోవూరులో జయభారత్ పార్టీ అభ్యర్థిగా బి. సుకు మార్, నెల్లూరు నగరం నుంచి పిరమిడ్‌పార్టీ ఆఫ్ ఇండియా పి. శ్యామల, భారతీయ చైతన్యపార్టీ కె. చిన్న మహేష్, నెల్లూరు రూరల్ నుంచి ఇండిపెంటెండ్‌గా ఎస్‌కె. ముజీబ్, బి.సురేష్, అఖిల భారత జన్ సింగ్ కె.శీరీషా, సర్వేపల్లి నుంచి ఇండిపెండెంట్‌గా కె.భాస్కర్, కె. నారాయణ, పి.శ్రీహరి నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఉన్నారు. 32 మంది 44 సెట్లు దాఖలు చేశారు.

విద్యుత్ శాఖ ఎస్ఇ సమీక్ష

నెల్లూరు :2019-20 వరకు పెండింగ్ లో ఉన్న వర్క్ ఆర్డర్లను ఈ నెలాఖరి లోపల క్లోజ్ చేయకపోతే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు జీతాల నుండి రికవరీ చేస్తామంటూ విద్యుత్ శాఖ ఎస్ఇ వి విజయన్ హెచ్చరించారు. సోమవారం విద్యుత్ భవన్ లో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్‌తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెటీరియల్ డ్రా చేసి పనులు చేయకుండా ఎందుకు పెండింగ్ లో పెట్టుకుంటున్నారని ప్రశ్నించారు . సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎఇ టెక్నికల్ బాలచంద్ర పాల్గొన్నారు.

నగదు, మద్యం బాటిళ్లు సీజ్

నెల్లూరు :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మద్యం, నగదు, పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న చిన్నబజార్ పరిధిలో రూ.1,86,500/-, సైదాపురం పరిధిలో రూ.93,400/- నగదును, కావలి రూరల్ పరిధిలో రూ. 18,675/- విలువ గల 9 బస్తాల పిడిఎస్ రైస్ స్వాధీనం చేసుకున్నారు. సైదాపురం పరిధిలో-12, కొడవ లూరు-21, మర్రిపాడు-35, కె.పి పోర్ట్-8, కొండాపురం-33, వికె పాడు-30, వివిపాలెం-14, కావలి రూరల్-43, ఆత్మకూరు-10, ఏఎస్ పేట-8, ఎఫ్‌జె వాష్-500 లీటర్లు ,ఎస్ఈబి-4348 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు.


నామినేషన్ పత్రం అందజేస్తున్న దృశ్యం

అట్టహాసంగా 'కోసూరు' నామినేషన్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని తోటపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కోసూరు నారాయణ గౌడ్ సర్వేపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన తన ఇంటి నుంచి బ్యాండ్ మేళాలు, తప్పెట్లు, బాణాసంచా వేడుకలతో అట్టహాసంగా బయలు దేరి వెళ్లి నామ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అనంతరం నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనను గెలిపించి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలుగ జేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నారాయణ గౌడ్ స్నేహితులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వలంటీర్లకు గౌరవ వేతనం పెంచుతాం..

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం ఖాయమని భావించి వలంటీర్లు టిడిపిలోకి వలసలు జోరు అందుకున్నాయని వారికి నారా చంద్రబాబు నాయుడు రూ.10వేలు గౌరవ వేతనం అందిస్తారని మాజీ మంత్రి టిడిపి సిటీఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు గోమతినగర్‌లోని మాజీ మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన సమక్షంలో వాలంటీర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్ వ్యవస్థను కొనసాగించడంతో పాటు వారికి గౌరవ వేతనం పెంచడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా టీడీపీ ప్రభుత్వంలో పదివేల రూపాయల గౌరవ వేతనం అందచేస్తామని మాటిచ్చారన్నారు. రానున్న ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని భావించిన వలంటీర్లు టీడీపీలో చేరుతుండడం సంతోషంగా ఉందన్నారు.

CHANGE OF NAME

I, MAHAMMAD MUNEER BASHA (old Name), Resident of Peer Saheb Peta, Ananthasagaram, SPSR Nellore Dt-524302, AP. Here by declare that I have changed my name as **MAHAMMAD MUNNEER BHASHA** (New Name) S/o. MAHAMMAD KHALESHA.

రిజిస్టర్డ్ వీలునామా పోయినది

కందుకూరు పట్టణం, మునిసిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, ఎర్రగుంటపాలెం నివాసి **మర్రిపూడి మహేంద్ర**, తండ్రి **మాధవరావు**కు చెందిన వీలునామా **నెం: 12 ఆఫ్ Bk III/2020** పార్టేషన్ డీడ్ నెంబర్ **1553/2000** సర్వే నెంబర్ **282/1** లోని **య1.37 సెంట్లుకు** సంబంధించి **తేది:17-06-2020**న రిజిస్టర్ అయిన ఒరిజినల్ వీలునామా డాక్యుమెంటు ఇల్లు మారుతుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
మర్రిపూడి మహేంద్ర, తండ్రి **మాధవరావు**,
1వ వార్డు, ఎర్రగుంటపాలెం, కోవూరు రోడ్డు,
కందుకూరు పట్టణం, ఎస్ పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
సెల్: **7981939334**

క్రీడలతో విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలి

ప్రజాశక్తి-కావలి

క్రీడల ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలని లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి నేటి సమాజంలో బాలికలు వ్యాయామం ద్వారా క్రీడల ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంచుకొని ఆరోగ్యంగా మానసిక సంతోషంగా విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ క్రీడాకారిణి కె.నిఖిల్ సోమవారం మాట్లాడుతూ బాలికలు చదువుతో పాటు ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించాలని కోరారు. వివిధ రకాలైన క్రీడలు, ధ్యానం ద్వారా శారీరక దారుఢ్యం పెంచుకొని వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. బాలికలు మంచి పోష్టికాహారం తీసుకొని రక్తహీనతను అధిగమించి విద్యను పూర్తి చేసి ఉన్నత విద్యను సాధించాలన్నారు. కార్యక్రమానికి ఎపి గురుకుల సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జి.సుజాత అధ్యక్షత మాట్లాడుతూ బాలికలు వేసవి సెలవుల్లో ఇళ్ల దగ్గర పుస్తక పఠనం చేస్తూ తల్లిదండ్రులతో బంధువులతో ప్రేమతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలికలు పాల్గొన్నారు.

సెక్రటరీ నియామకం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలం సోమశిల గ్రామానికి చెందిన పాస్టర్ పల్లాపు జాన్ భాస్కర్‌ను వైసిపి ఎపి రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ కమిటీ సెక్రటరీగా సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించారు. పాస్టర్ జాన్ భాస్కర్ తాను నెల్లూరు జిల్లాలో వైసిపి తరుపున క్రిస్టియన్ మైనారిటీ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా పని చేస్తూ ఉన్నారు. జిల్లాలో పాస్టర్స్ సమస్యలు,

చర్చిలపై దాడులు జరిగినప్పుడు వెంటనే జాన్ భాస్కర్ స్పందించి వారికి న్యాయం జరిగేలా అధికారులతోను చర్చించి సమస్యలను పరిష్కరిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ భాస్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ భాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ జి.ప్రకాష్, ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, మండల నాయకులు ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్‌కి సంఘ కాపరులకు విశ్వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కావలిలో 5 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-కావలి

కావలి అసెంబ్లీ నియోజక వర్గానికి సోమవారం 5 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కావలి ఆర్.డి.ఒ. వి.కె.శీనానాయక్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా పసుపులేటి సుధాకర్, ఆయనకు డమ్మీగా అయన సతీమణి పసుపులేటి సుగుణలు తమ


నామినేషన్ల పత్రాలు అందజేస్తున్న దృశ్యం

నామపత్రాలు దాఖలు చేశారు. జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా నరేంద్ర ముప్పసాని, స్వతంత్ర అభ్యర్థు లుగా రాచూరు వెంకట సుబ్బా రావు, అనుమా లుశెట్టి హరి ప్రసాదరావులు తమ నామినేషన్ లను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి శ్రేయస్సు కోసం పాటుపడుతూ.. ఇంటి పెద్ద కుమారుడిలా సేవలందిస్తూ ఉండడంతో తనపై ప్రజలు ఆదరణ చూపిస్తూ పార్టీలో చేరి గెలుపునకు కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి లోని కొత్తవెల్లంటి గ్రామ సర్పంచ్ తురిమెర్ల లక్ష్మి వారి భర్త తురిమెర్ల రామారావు వైసీపీకి రాజీనామా చేసి, 100 కుటుంబాలు, అలాగే 26వ డివిజన్ లోని కొంతమంది, 30వ డివిజన్ లో కుమ్మరకుంట, కాలనీకి చెందిన దాదాపు 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ

ప్రచారంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

కార్యాలయంలో సోమవారం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. తనకు అండగా నిలిచేందుకు పెద్దమనసు చేసుకొని తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన సర్పంచ్ తురిమెర్ల లక్ష్మి, ఇతర గ్రామ నాయకులకు పేరుపేరున ధన్యవాదాలు తెలియ జేస్తున్నా నన్నారు. కొత్తవెల్లంటి గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధి విషయంలో కొన్ని సమస్యలు చెప్పారనీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కొత్తవెల్లంటి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటాన న్నారు.వైసీపీ ప్రభుత్వంలో గ్రామల అభివృద్ధి కుంటుపడిందనీ, అందువల్లనే టీడీపీ లో చేరానన్నారు. ఏ సమస్య వచ్చినా మీ ముందు నేనుంటా నని ఆదరించి గెలిపించా లన్నారు .నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజయానికి కృషి చేస్తానని కొత్తవెల్లంటి గ్రామ సర్పంచ్ తురిమెర్ల లక్ష్మి తెలిపారు.

ప్రజల ప్రాణాలతో వ్యాపారం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసీపీ ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తుందని..కల్తీ మద్యం తాగి 3వేల మంది పైగా చనిపోయారని, వేలమంది అనారోగ్య పాలై ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, బ్యాంక్ కాలనీలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈ ఐదేళ్ల వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నిత్యావసర ధరలు పెరిగాయన్నారు. ఒకచేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాక్కునే ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు.ఆంధ్రరాష్ట్రంలో ఈ ఐదేళ్లలో కల్తీ మద్యం తాగి 3వేల ,మంది చనిపోయారనీ,కొన్ని లక్షలమంది కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో హాస్పిటల్ పాలయ్యారన్నారు. ప్రజల ప్రాణాలతో, ఆరోగ్యంతో వ్యాపారం చేసే ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది ఒక్క జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమేననారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.


ప్రచారం చేస్తున్న దృశ్యం

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-సీతారామపురం

ప్రతి పేద కుటుంబానికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని అడుగడుగునా ప్రజలు నీరాజనాలు తెలుపుతున్నారని ఉదయగిరి నియోజకవర్గ మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరురాజు పేర్కొన్నారు. సోమవారం సీతారామపురంలోని మెయిన్ బస్టాండ్, బెస్త కాలనీలలో పర్యటించి నెల్లూరు ఎంపిగా వేణుబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో నెల్లూరు ఎంపిగా వెణుంబాక విజయసాయి రెడ్డి, ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిలకు అత్యధిక మెజారిటీ వచ్చేలా ఓటు వేయాలన్నారు. ప్రతి ఇంటా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధి పొందిన వారే ఉన్నారని ఎక్కడికి వెళ్లినా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటామని ప్రజలు తెలుపుతున్నారన్నారు. జిల్లాలోనే వైసిపికి అత్యధిక మెజారిటీ వచ్చే నియోజకవర్గంగా ఉదయగిరి నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పాలగిరి ముద్దుకృష్ణమరాజు, సింగారెడ్డిపల్లి చంద్రమౌళి, పవన్ కుమార్, స్థానిక వైసిపి నాయకులు పిడతల ప్రభాకర్, పిడుగు నవీన్, శ్రీహరి రాజు, మంకెన గిరి, కిస్టా మూడవ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు,

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని వరిగొండ గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఇంటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు కర్పూరపు శ్రీనివాసులు రెడ్డి, ఏపూరు కృష్ణ, బీజేపీ నాయకులు కామిరెడ్డి వెంకురెడ్డి తదితరులు పంచాయతీలోని దేవలాల్లమిట్ట తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు టిడిపి, జనసేన ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాలని పేర్కొన్నారు. . మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని, ఎంపిగా వరప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వై. శ్రీహరి, టీడీపీ, జనసేన, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
మంగళవారం 23 ఏప్రిల్ 2024

వైసిపిలోనే కొనసాగుతా..

- సంగం సర్పంచ్ నిమ్మల రమణమ్మ

ప్రజాశక్తి-సంగంలోని కొండారెడ్డి గెస్ట్‌హౌస్‌లో సంగం సర్పంచ్ నిమ్మల రమణమ్మ, వైసిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. దివంగత మేకపాటి గౌతంరెడ్డి భిక్షతోనే తాను సర్పంచ్‌గా గెలిచానని ఆమె తెలిపారు. తాను వైసిపిలోనే కొనసాగుతానని, ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల కొందరు బలవంతంపై ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిపై తప్పుగా మాట్లాడానని, ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి క్షమాపణలు కోరుతున్నాన్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు రఘునాథరెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ రమణమ్మ అమ్ముడిపోయిన ప్యాకేజీ స్టార్లను అనుసరించకుండా అరుదైన గౌరవం కల్పించిన వైసిపినే నమ్ముకుంటానని చెప్పడం ఆనందించదగ్గ విషయమన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఎస్‌సి, ఎస్‌టిలకు అనేక సంక్షేమ పథకాలను అందించారని పేర్కొన్నారు. సర్పంచ్ రమణమ్మకు రాబోయే రోజుల్లో ఉన్నతమైన స్థానం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శంకర్‌రెడ్డి, సంగం, దువ్వూరు సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి, సంగమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రవీంద్రబాబు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ ఫలితాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సోమవారం విడుదల చేసిన 2024 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 86శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం అనంతలక్ష్మి తెలిపారు. ఆ పాఠశాల విద్యార్థిని పీసోనీ 586 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. అదే క్రమంలో పాఠశాల విద్యార్థులు కె.శ్రీకృష్ణ (565) ఎం. షాలిని (557) కే భాను శ్రీ (553) మార్కులు చొప్పున సాధించినట్లు ప్రథమ స్థానంలో నిలిచిన పీసోని పాఠశాల హెచ్‌ఎం ఉపాధ్యాయుడు అభినందించి మిఠాయిలు

పీసోని (583)

తినిపించారు. పాఠశాల కమిటీ చైర్మన్ మల్లికార్జున ఉపాధ్యాయులు మధుసూదన్‌శర్మ పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని షేక్ షమీహ 591 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ అమరావతి డైరెక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అలాగే శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు షేక్ ఆర్షియా సిద్ధిక్ 581 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల నిర్వాహకులు గార్లపాటి సురేష్ బాబు తెలియజేశారు.

90శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని 8 జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు సోమవారం వెలువడిన పది ఫలితాల్లో 90శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటారు. మండలంలో 8 జెడ్‌పి ఉన్నత పాఠశాల నుంచి 193 మంది పది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 171 మంది ఉత్తీర్ణులై మండల స్థాయిలో 90శాతం ఉత్తీర్ణత సాధించి నిలిచారు. కాగా ఏ పాఠశాలలో కూడా నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేదు. పెద్దిరెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, కాకొల్లు వారి పల్లె, వరికుంటపాడు పాఠశాలలో 90శాతం పైబడి, జడదేవి, నార్త్ కొండాయ పాలెం, విరు వూరు, తూర్పు రొంపి దొడ్ల, పాఠ శాలల్లో 80శాతం పైబడి

మధుసూదన్ (586) శ్రీ తేజ(568) జి. హారిక (566)

విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల ప్రథమ ద్వితీయ స్థానాల్లో తిమ్మారెడ్డి పల్లె జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన కె.మధుసూదన్ 586, జి.శ్రీతేజ 568, తృతీయ స్థానంలో వరికుంటపాడు పాఠశాలకు చెందిన జి.హారిక 566 మార్కులు సాధించి నిలిచారు. వీరికి పాఠశాలల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందనలు తెలుపుతున్నారు.

పది ఫలితాలలో 87శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని 12 ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు 374 మంది విద్యార్థులు హాజరు కాగా 326 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 87శాతం ఉత్తీర్ణత లభించింది. బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో 14 మందికి గానూ 14 మంది ఉత్తీర్ణులై నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. చుంచులూరు ఉన్నత పాఠశాలలో 31 మందికి గానూ 25 మంది, కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాలలో 18 మంది గానూ 16 మంది, మర్రిపాడు ఉన్నత పాఠశాలలో 62 మందికి గానూ 48 మంది, చిలకపాడు ఉన్నత పాఠశాలలో 15 మంది గానూ 14 మంది, పొంగూరు ఉన్నత పాఠశాలలో 15 మంది గానూ 14 మంది, పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 34 మందికి గానూ 28 మంది, టి.ఎస్.పేట ఉన్నత పాఠశాలలో 25 మందికి గానూ 22 మంది, నందవరం ఉన్నత పాఠశాలలో 30 మందికి గానూ 28 మంది, కంపసముద్రం ఉన్నత పాఠశాలలో 19 మంది గానూ 13 మంది, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 39 మంది గానూ 36

మంది, ఎపి మోడల్ స్కూల్ నందవరంలో 72 మంది గానూ 68మంది ఉత్తీర్ణులైనారు. ఎపి మోడల్ స్కూల్, నందవరంకు చెందిన మనోజ్ 577 మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించాడు. పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన చందన 566 మార్కులతో ద్వితీయ స్థానం, నందవరం ఉన్నత పాఠశాలకు చెందిన తస్లీమా కౌసర్ 564 మార్కులతో తృతీయ స్థానం, ఎపి మోడల్ స్కూల్‌కు చెందిన వెంకట ముఖేష్ 563 మార్కులతో నాలుగో స్థానం, చుంచులూరు ఉన్నత పాఠశాల చెందిన జ్ఞాపిక 561 మార్కులతో ఐదవ స్థానం సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారులు నజీర్ భాషా, ధనలక్ష్మి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

అనంతసాగరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-అనంతసాగరం : సోమవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని 9 ఉన్నత పాఠశాలలో, గిరిజన గురుకులం సోమశిల, ఉత్తమ ఫలితాలను సాధించాయి. మండలంలోని రేవూరు ఉన్నత పాఠశాల 98శాతం, సోమశిల ఉన్నత పాఠశాల 93శాతం, చిలకల మర్రి ఉన్నత పాఠశాల 100శాతం కొత్తపల్లి ఉన్నత పాఠశాల 100శాతం, వెంగంపల్లి ఉన్నత పాఠశాల 100శాతం, కామిరెడ్డిపాడు ఉన్నత పాఠశాల 75శాతం, అనంతసాగరం ఉన్నత పాఠశాల 88శాతం, ఉప్పలపాడు ఉన్నత పాఠశాల 82శాతం, సోమశిల గిరిజన ఉన్నత పాఠశాల, 95 శాతం, జంగాలపల్లి ఉన్నత పాఠశాల 57శాతం ఉత్తీర్ణత సాధించాయి. 267 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 243 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

నలంద విద్యాసంస్థలకు స్టేట్ ర్యాంక్

ప్రజాశక్తి-కావలి

విద్యార్థినికి ఎంఎల్‌ఎ అభినందనలు

సోమవారం విడుదలైన 2023-2024 ఎస్.ఎస్.సి. పరీక్షా ఫలితాలలో కావలి నలంద స్కూల్ విద్యార్థిని గునపాటి ధనుష్య 600 మార్కులకు 596 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కావలి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి విద్యార్థిని ధనుష్యను ప్రత్యేకంగా అభినందించారు. నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎమ్.డి.మజహర్ ఈ విజయానికి కారకులైన ప్రిన్సిపల్, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్స్ ఎమ్.డి.వసీం, ఎమ్.డి. ఫహీంలు కూడా మాట్లాడుతూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇంత మంచి రిజల్ట్స్ రావటానికి కారణం ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్, వ్యక్తిగత పర్యవేక్షణ, వీక్లీ టెస్టులు, స్టడీ హవర్సేనని తెలియజేశారు. గునపాటి ధనుష్య మాట్లాడుతూ తన విజయానికి నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్ రూపొందించిన టెన్త్ క్లాస్ ప్రత్యేక శిక్షణా ప్రోగ్రామ్ కారణమని తెలిపింది. ఈ సందర్భంగా స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ బిడ్డ విజయానికి అధ్యాపకులు ఎంతగానో సహరించారని తెలియజేశారు. కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'కు రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు

ప్రజాశక్తి-కావలి

సోమవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో కావలి పాతూరు శ్రీ చైతన్య స్కూలు విద్యార్థిని సి.హెచ్.చాతుర్య 596 మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్‌ను సాధించింది. ఈ విషయాన్ని స్కూలు ఎ.జి.ఎం. వి.కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి.అమర్ నాథ్, రీజినల్ ఇంచార్జి జి.శైలేష్ కుమార్‌లు మాట్లాడుతూ తమవిద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాలలో 590, ఆ పై మార్కులు సాధించిన సిహెచ్.గౌతమ్, శ్రీరాజ్, వి సృజన, ఎన్.భవ్యశ్రీలకు 592, కె.లోకేష్ రెడ్డి, పి.కార్తీకా, ఎస్.కె.ఈజ్మా, పి.లీలా మానుష్‌లు 591 మార్కులు సాధించి, విజయ దుందుభి మోగించారని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కె.శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ పి.శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ఘనంగా అభినందించారు.

సార్వత్రిక సంగ్రామం

నామినేషన్‌కు తరలిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరుకుంటపాడు నుంచి టిడిపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ నామినేషన్‌కు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో భారీగా ఉదయగిరికి తరలి వెళ్లారు. తొలిత అన్ని గ్రామాల నుంచి మండల కేంద్రమైన వరికుంటపాడుకు చేరుకొని కాకర నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ప్రత్యేక వాహనాలపై తరలి వెళ్లారు.

కందుకూరు కాంగ్రెస్ అభ్యర్థిగా మొహిద్దీన్

రూరల్ వైసిపి అభ్యర్థిగా ఆదాల నామినేషన్

ఆత్మకూరులో ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్

ఉదయగిరిలో కాకర్ల సురేష్ నామినేషన్

నెల్లూరు సిటీలో పొంగూరు నారాయణ

నామినేషన్ల కోలాహలం..

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : నాల్గవ రోజు నెలూరు జిల్లాలో 32 నామినేషన్లు దాఖలయ్యాయి. నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొప్పోలు రఘు నామినేషన్లు దాఖలు చేశారు. 8అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్వేపల్లి నుంచి వైసిపి అభ్యర్థి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు అసెంబ్లీ నుంచి టిడిపి అభ్యర్థిగా పి.నారాయణ, నెల్లూరు రూరల్ నుంచి వైసిపి అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు నుంచి టిడిపి అభ్యర్థిగా ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి నుంచి టిడిపి అభ్యర్థిగా కాకార్ల సురేష్, కందుకూరు వైసిపి అభ్యర్థిగా బుర్రా మధుసూదన్‌యాదవ్, కావలి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పసుపులేటి సుధాకర్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. ఎంఎల్‌ఎ స్థానాలకు 30మంది అభ్యర్థులు 40సెట్లు దాఖలు చేయగా ఎంపి స్థానానికి ఇద్దరు అభ్యర్థులు మూడు సెట్లు దాఖలు చేశారు.

ఆత్మకూరులో వైసిపి తరపున

ఆత్మకూరులో టిడిపి తరపున ఆనం నామినేషన్

జెబిఎన్‌పి అభ్యర్థి నామినేషన్ దాఖలు

'క్రాంతి' విజయకేతనం

ప్రజాశక్తి-కావలి : సోమవారం విడుదలైన ఎస్-ఎస్‌సి ఫలితాల్లో కావలి వెంగళరావు నగర్‌కు చెందిన క్రాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల చెందిన పదో తరగతి విద్యార్థిని షణ్ముఖ 600 మార్కులకు 582మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి స్కూల్లో ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా అభినందించి సన్మానించారు. అత్యధిక మార్కులు సాధించిన వారిలో ఉమేష్ సన 569, లతీఫా 555, కెమెరా 548, గౌరీ547, వేణు మాధవ 542, చంద్రశేఖర్541, శివాని

535 మార్కు సాధించారని తెలిపారు. పాఠశాలలో 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ విజయానికి కారకులైన ప్రిన్సిపల్, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంత మంచి రిజల్ట్స్ రావటానికి కారణం ప్రణాళికబద్ధమైన ప్రిపరేషన్, వ్యక్తిగత పర్యవేక్షణ, వీక్లీ టెస్టులు, స్టడీఅవర్సే అని తెలియజేశారు. మార్కులు సాధించిన విద్యార్థిని షణ్ముఖ శర్మ మాట్లాడుతూ తన విజయానికి క్రాంతి పాఠశాల యాజమాన్యం రూపొందించిన 10వ తరగతి ప్రత్యేక శిక్షణా ప్రోగ్రామ్ కారణమని తెలిపింది.

ప్రథమస్థానం ప్రభుత్వ స్కూళ్లదే.. : ఎంఇఒ

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

ఉదయగిరి మండల ప్రథమ స్థానం 583 ప్రభుత్వ స్కూలుకే దక్కిందని ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. సోమవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మండలం నుండి మొత్తం 327 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కాగా 291 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల ఉత్తీర్ణత శాతం 86.57శాతం సాధించారని ప్రభుత్వ పాఠశాలల నుండి 276 మంది హాజరు కాగా 243 మంది విద్యార్థులు ఉత్తీర్ణత 85.71శాతం. సాధించారని, అదేవిధంగా ప్రయివేటు పాఠశాలల నుండి 51మంది విద్యార్థులు హాజరుకాగా 48 మంది ఉత్తీర్ణత 92.31శాతం సాధించారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి విద్యార్థులైన షేక్ సానియా 583 మార్కులతో మండల ప్రథమ స్థానం, ఎన్.జ్యోస్తిక 579 ద్వితీయస్థానం, ఎన్.శ్రావ్య 576 తృతీయ స్థానం సాధించారని తెలిపారు. అంతేగాక జిల్లా ఉన్నత పాఠశాల కృష్ణంపల్లి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు.

ఇండియా ఫోరమ్

అభ్యర్థులను ఆదరించండి

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న నాయకులు

ఇండియా ఫోరమ్‌లోని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు, ఎంఎల్‌ఎ అభ్యర్థి సోము అనిల్‌కుమార్ రెడ్డికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇంతవరకు రాజకీయంలో ఎదిగిన చంద్రబాబు నాయుడు నుండి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తండ్రి రాజశేఖర్ రెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, తదితర రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి ఎదిగారని, కాంగ్రెస్ పార్టీ ఎవరికీ పోటీ కాదన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ప్రతి ఒక్కరికీ కూడు గూడు విద్య, వైద్యం అందాయన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతోనే సాధ్యమని అది ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చేవూరి దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఎదిగారని వారు ఎవరి చేయని అభివృద్ధిని జిల్లా ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు గతంలో జిల్లా కలెక్టర్‌గా ఉండి బడుగు బలహీన వర్గాలకు అనేక కార్యక్రమాలు రూపొందించారన్నారు. ప్రజలలో చైతన్యం కలిగించేందుకు అక్షరాస్యత పేరుతో 7లక్షల మందిని చైతన్యవంతం చేశారన్నారు. పేదవారి మరింత అభివృద్ధి కోసం భూ పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సేవా మూర్తులను గుర్తించుకోకుండా సూట్ కేసులు పట్టేవారికి సేవ మూర్తుల మధ్య పోటీ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రత్యేక హోదాతో మన ప్రాంత సమస్యలన్నీ తీరుతాయని ప్రత్యేక హోదా ప్రతి వ్యక్తి హక్కు అని 13న జరిగే పోలింగ్లు ఓటు అనే ఆయుధంతో ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఓ మంచి వారిని సేవా మూర్తులైన కొప్పుల రాజును సోము అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఫర్దిన్ భాషా, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, ఉమ్మడి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

కావలిలో ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

29వ వార్డులో ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వైసిపి వార్డు ఇన్‌ఛార్జులు పెనుమల్లి అశోక్, వింతప్రభాకర్‌రెడ్డిలు గజమాలలు వేసి, పూలుజల్లుతు, హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. వార్డులోని ప్రజలను పరిచయం చేశారు. అనంతరం ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. వార్డులోని హిందూ, ముస్లిం, మైనార్టీ, క్రిస్టియన్ సోదరులతో ఆశీర్వాదాలు అందుకున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు. వార్డులోని ప్రజలు ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి బ్రహ్మరథం పట్టడంతో ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సంతోషం వెల్లబుచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 29వ వార్డు ప్రజల ఆదర అభిమానులకు నేను ఎప్పుడు రుణపడి ఉంటానని మీరు చూపించిన ప్రేమ ఎప్పటికీ గుర్తు పెట్టుకొని మీ ప్రాంత అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికలలో ఎంపిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డికి, మూడోసారి ఎంఎల్‌ఎగా పోటీ చేస్తున్న తనకు అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ప్రజాశక్తి-కావలి : కావలి టౌన్ ముసునూరులో సోమవారం వైసిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థిగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయి రెడ్డిని గెలిపించాలని, జగనన్న అమలుపరిచిన సంక్షేమ పథకాలు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని శ్రీశైలం బోర్డ్ డైరెక్టర్ కేతిరెడ్డి జగదీశ్ రెడ్డి, నాయకులు చేపట్టారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : కులం, మతం ప్రాంతాలతో పాటు రాజకీయాలు చూడకుండా రాష్ట్ర ప్రజలందరికీ ప్రజలందరికీ సంక్షేమాన్ని పంచి పెడుతున్న సిఎం జగనన్నతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మండల వైసిపి నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని గువ్వాడి గ్రామంలో సర్పంచ్ సేసం నాగభూషణం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని అప్పారావుపాలెం పంచాయతీ కొత్తపాలెం, కొట్టాలు ప్రాంతాల్లో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి విజయసాయి రెడ్డికి మద్దతుగా జెడ్‌పిటిసి ప్రసన్నలక్ష్మి, జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, రూరల్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నుంచి చాలా మంది వచ్చేశారని, గెలుపు తమదే అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని, కరెన్సీ నోట్లతో నాయకులను, ప్రజలను కొనేస్తామంటూ అహంకార ధోరణితో ఉన్నారని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి పక్షాన ఉన్నారని, ఓటు అనే ఆయుధంతో మే 13న వీరికి బుద్ధి చెప్తారని, జూన్ 4న ఈ టిడిపి నాయకులు ఆత్మకూరు నియోజకవర్గంలో ఒక్కరు కూడా కనపడరని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో సర్పంచులు సతీష్ నాయుడు, ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనువాసులు రెడ్డి, రూరల్ వైసిపి మహిళా నాయకులు తోడేటి భాగమ్మ, బాబుల్ రెడ్డి, రమేష్ నాయుడు, జనార్దన్ రెడ్డి, రావూరి శ్రీనివాసులు రెడ్డి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

'హోలీ ఏంజెల్స్'లో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నాలుగు స్థానాలు హోలీ ఏంజెల్స్ హైస్కూల్ కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ వి.సుధాకర్ తెలిపారు. సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక హోలీ ఏంజల్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. 600 మార్కులకు గానూ మొదటి స్థానం సిహెచ్.శ్రావణి 580, ద్వితీయ స్థానం ఆర్.రశ్మిత 575, తృతీయ స్థానం షేక్.ఆలియా 573, నాలుగో స్థానంలో షేక్.ఫరా 571 మార్కులు సాధించారు. జరిగిన పరీక్షకు హాజరైన 35మంది విద్యార్థులకు గానూ 21 మంది 500 మార్కులకు పైగా సాధించి స్కూలు 100శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. అనంతరం విద్యార్థులను కరస్పాండెంట్ వి.సుధాకర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

'ఎంకెఎస్' విద్యార్థి టాపర్

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ఎ కె కండ్రిక గ్రామంలో ఉన్న ఎంకెఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కావలి వెంకట నేహ మండలంలో ప్రథమ స్థానం 600 మార్కులకు 580 మార్కులు, ద్వితీయ స్థానం నారాయణ శ్రీ వైష్ణవి 567, తృతీయ స్థానం షేక్ అబుహంస 546 మార్కులు వచ్చాయని కరస్పాండెంట్ సాధనాల మనోహర్ నాయుడు తెలిపారు. మండలం ఫస్ట్ వచ్చిన కావలి వెంకట నేహ తండ్రి కావలి శ్రీనివాసులు, దేవసేన తాళ్లూరు గ్రామంలో వ్యవసాయం చేస్తున్నారని, తన కూతురిని ఇంజనీర్ ఉద్యోగం చేయాలనేది వారి ఆశయాన్ని నెరవేర్చేందుకు కష్టపడి చదివిందని తను ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉద్యోగం సంపాదిస్తానని పట్టుదలతో ఉందని తెలిపారు. విద్యార్థులకు మండలంలో మంచి ర్యాంకులు సంపాదించి నందుకు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకులు సంపాదించిన విద్యార్థులకు కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల్లో 83.01శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, గురుకుల పాఠశాలల్లో సోమవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 83.01 శాతం ఉత్తీర్ణతలయ్యారు. తెలుగు మీడియంలో 233 మందికి గాను 153 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీష్ మీడియంలో 618 గాను 513 మంది ఉత్తీర్ణులు అయినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. గొలగమూడిలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బిసి బాలికల పాఠశాల విద్యార్థిని ఎస్.సుస్మిత 584 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం నిలిచింది.ద్వితీయ స్థానంలో పూడిపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి నిక్కుదల సుధీష్‌కు 571 మార్కులు, తృతీయ స్థానంలో పూడిపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని జానా హరిత 570 మార్కులు సాధించింది. గొలగమూడి లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బీసీ బాలికల పాఠశాల ఏపీ ట్రైబుల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు 100శాతం, ఉత్తీర్ణతలు సాధించాయి.

వరిగొండ హైస్కూల్ 100శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని వరిగొండ హైస్కూల్ నూరు శాతం ఉత్తీర్ణతను సాధించింది. సోమవారం ఎంఇఒ సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి పదవ తరగతి పరీక్షల ఫలితాలను ప్రకటించారు. ఈ మేరకు వరిగొండ హైస్కూల్ నుంచి బాలురు 15, బాలికలు 10 వంతున మొత్తం 25 మంది పరీక్షలకు హాజరు కాగా 25 మంది విద్యార్థులు పాసై మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. 94 శాతంతో కోడూరు గురుకులం రెండో స్థానం, 93 శాతం తో చిన్నచెరుకూరు హైస్కూల్ మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా 85 శాతంతో టిపి గూడూరు హైస్కూల్, 76 శాతంతో ఈదూరు, 71 శాతంతో చెన్నపల్లెపాలెం హైస్కూల్ ఉత్తీర్ణతను సాధించాయి.ఇక పోతే 568 మార్కులతో కోడూరు గురుకులం విద్యార్థిని ఐ.అనూహ్య, 559 మార్కులతో కె.నాగమణి, 546 మార్కులతో చిన్నచెరుకూరు విద్యార్థి కె. చరణ్ లు మం డల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలను కై వసం చేసుకున్నారు. మొదటి మూడు ర్యాంకులను సాధించినట్లు ఎంఇఒ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

టెన్త్‌లో సత్తాచాటిన అదాని విద్యామందిర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముత్తుకూరు ఆర్ అండ్‌ఆర్ కాలనీలోని అదాని విద్యా మందిర్‌కు చెందిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పదవ తరగతిలో మొత్తం 56 మంది విద్యార్థులకు గాను 55 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ స్థానంలో 53 మంది ఇద్దరు ద్వితీయ స్థానం పొందారు. అల్లు జాహ్నవి విద్యార్థి 575 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం సాధించింది. పదో తరగతి ఫలితాల్లో అదాని విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాల సాధించడంతో పోర్ట్ సిఇఒ జిజె రావు, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ వేణుగోపాల్, రాజేష్ రంజన్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, హర్షం వ్యక్తం చేశారు.

రేషన్‌డీలర్‌కు అడ్డాగా సచివాలయం

- 24 గంటలు గడచినా
మద్యం నిందితులపై చర్యాలేవీ..? : టిడిపి

ప్రజాశక్తి-కావలి

రేషన్ డీలర్‌కు అడ్డాగా సచివాలయం మారిపోయిందని, ప్రజలకు సేవలు అందించాల్సిన సచివాలయాల్లో మద్యం, రేషన్ బియ్యం నిల్వ చేయడం దారుణమని సోమవారం టిడిపి నాయకులు విమర్శించారు. సచివాలయంలో మద్యం దాచి అడ్డంగా దొరికిపోయిన వైసిపి నేతలతీరును విమర్శిస్తూ కావలి టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు చవల రామకృష్ణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అరాచకాలన్నీ అధికార పార్టీ చేసి, బురద మాత్రం ప్రతి పక్షంపై చల్లుతుందన్నారు. సివిజల్‌లో తాము ఫిర్యాదు చేస్తే, అధికారులు వచ్చి తనిఖీలు చేసి మద్యం, రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సచివాలయ అడ్మిన్ వద్ద ఉండాల్సిన తాళాలు రేషన్ డీలర్ వద్ద ఎలా ఉంటాయని ప్రశ్నించారు. 24 గంటలు గడిచినా అధికారులు ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మద్యంపై నేర చరిత్ర ఎవరికి ఉందో కావలి ప్రజలందరికీ తెలుసన్నారు. సచివాలయంలో బియ్యన్ని, మద్యాన్ని దాచిన ఘనత ఎంఎల్‌ఎకే దక్కుతుందన్నారు. సచివాలయం ఉద్యోగులపై ఏం చర్యలు తీసుకున్నారో అధికారులు వెంటనే తెలపాలన్నారు. దేవరకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ కావలి సంపద దోచుకున్న ఎంఎల్‌ఎలు గతంలో లేరని, ప్రస్తుత ఎంఎల్‌ఎకు దోచుకోవడమే పని అయిపోయిందన్నారు. 2019లో ఎంఎల్‌ఎ అయిన దగ్గర నుండి జనాలకు పట్టపగలు చుక్కలు చూపిస్తున్నాడన్నారు. ఇసుక, గ్రావెల్ తోలకాలతో కోట్లు గడించారని తెలిపారు. గుంజి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వాళ్ళే సచివాలయంలో రేషన్ బియ్యం పెట్టి, మద్యం పెట్టి టిడిపిపై నిందలు వేస్తున్నారని, నిజం గడప దాటేలోపు అబద్ధం ఊరు చుట్టి వచ్చిన చందంగా ఉందన్నారు. అభివృద్ధిలో పోటీ పడతామని చెప్పి, నీచమైన పనులను ఎంఎల్‌ఎ చేశాడన్నారు. వల్లేరి వెంకట కిరణ్ మాట్లాడుతూ అన్నవరం క్వారీలో అనుమతులతో వ్యాపారం చేశారని, భూకబ్జాలు ఎక్కడా చేయలేదని తెలిపారు. అన్నదమ్ముల మధ్య గొడవ పెట్టే నీచ సంస్కృతి వైసిపి నాయకులదని విమర్శించారు. దావులూరి దేవకుమార్ మాట్లాడుతూ సచివాలయ మద్యంపై వైసిపి నాయకులు కట్టుకథ అల్లుతున్నారని, ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. రేషన్ బియ్యం పెట్టిన, సచివాలయం తాళాలు ఉండే నంబూరి వెంకటేశ్వరరెడ్డిని విచారించాలన్నారు. ఆలా శ్రీని వాసులు, కనకకిరీటి రామకృష్ణ, సాదు శ్రీధర్, ఆంధ్ర శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

వలంటీర్లు రాజీనామా..

ప్రజాశక్తి-ఉదయగిరి

సిఎం జగన్ గెలుపు కోసమే కృష్ణంపల్లి సచివాలయం ఇద్దరు వలంటీర్లు రాజీనామా చేసినట్లు వలంటీర్లు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఆ పత్రాలను మండల అభివృద్ధి అధికారి డి.ఈశ్వరమ్మకు అందజేశారు. మండల పరిధిలోని కృష్ణంపల్లి సచివాలయంకు సంబంధించి ఇద్దరు వలంటీర్లు ఎంపిడిఒకు రాజీనామా పత్రాలను అందజేసి మాట్లాడారు.

ప్రజాశక్తి-సీతారామపురం : సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వలంటీర్ వ్యవస్థకు అడ్డు తగిలి వైసిపి ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయాలని చంద్రబాబు ప్రయత్నాలను నిరసిస్తూ సోమవారం సీతారామపురం మండలం లోని బాలాయపల్లి సచివాలయం పరిధిలోని 9 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి మాలాద్రి కి అందజేశారు. తమ సచివాలయం పరిధిలో మా ద్వారా పంపిన చేసిన సంక్షేమ పథకాలు పొందిన కుటుంబాలను చైతన్యం చేసి వైసిపి విజయానికి కృషి చేస్తామన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-వరికుంటపాడు

ప్రభుత్వ మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను సోమవారం అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్ళ స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ కె.తిరుపతయ్య విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికుంటపాడు సెంటర్ వద్ద ఎస్‌సి కాలనీకి చెందిన నందిపోగు ఆదినారాయణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని 9 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే తిమ్మారెడ్డిపల్లి సెంటర్ వద్ద తిమ్మారెడ్డిపల్లె గ్రామానికి చెందిన షేక్.కాలేషా అనే వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని అతనివద్ద నుంచి తొమ్మిది మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 526పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వాటిలో 408పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 111పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్39ఎన్ బి62సిఆర్ 10ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న07పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.270 కాగా కనిష్ఠ ధర రూ.219, సగటు ధర రూ.237.15 నమోదు కాగా, వేలంలో 18మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

టిడిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి టిడిపి కార్యాలయంలో సోమవారం పలు ప్రాంతాల నుండి వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు టిడిపి తీర్థం తీసుకున్నారు. కావలి పట్టణ 40వ వార్డు నుండి భారీ సంఖ్యలో ముస్లిం మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి పట్టణ 10వ వార్డుకు చెందిన షేక్ అల్ హర్, 40వ వార్డుకు చెందిన అబ్దుల్ ఆన్సర్ ఆధ్వర్యంలో వైసిపి సీనియర్ నేత, ముస్లిం మైనారిటీ మహిళా విభాగంకు చెందిన షేక్ అసిఫా, పెద్దఎత్తున ముస్లిం మహిళలు తెలుగుదేశంపార్టీలో చేరారు. పార్టీలోచేరిన ఆసిఫా మాట్లాడుతూ ముస్లిములపై కృష్ణారెడ్డి చూపుతున్న అభిమానం, ఆదరణ చూసి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు.

తాళ్లూరు వైసిపి వార్డు మెంబర్ చేరిక

బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీ 7వ వార్డు వైసిపి మెంబర్ కొణిజేటి హాజరత్తయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కావలి టిడిపి - బిజెపి - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

అల్లూరు మండలం చింతగుంట నుండి 10 మంది వైసిపి సానుభూతి పరులు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మేడా క్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

బోగోలు బిట్ -3 ఎంపిటిసి చేరిక

బోగోలు మండల బిట్ -3 ఎంపిటిసి వల్లాకి స్వరూప తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, బోగోలు ఎన్నికల పరిశీలకులు పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, కండ్లగుంట మధుబాబు నాయుడు, బోగిరి ప్రభాకర్, పూచ్చకాయల రమేష్, మేకల కిషోర్, మేకల మురళి, బొద్దులూరి ప్రభాకర్ సమక్షంలో ఎంపిటిసి స్వరూప తెలుగుదేశం పార్టీలో చేరారు. కావ్య క్రిష్ణారెడ్డి ఆమెకు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆమెకు హామీనిచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కావలి అభివృద్ధి కావ్య క్రిష్ణారెడ్డితోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరామన్నారు.

పగలే వెన్నలాయే..

- రాత్రి, పగలు తేడా లేకుండా కోతలు
- ఇదేమిటని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-కావలి రూరల్ : విద్యుత్ కోతలతో ఒకపక్క జనం అల్లాడుతుంటే మరోపక్క పట్టపగలు కూడా పలుగ్రామాలలో వీధిలైట్లు నిరంతరాయంగా విద్యుత్ కాంతులు విరజిమ్ముతున్నాయి. ఆరోజు, ఈరోజు అని తేడా లేకుండా నెలల తరబడి వీధిలైట్లు పగలు కూడా వెలుగుతున్నాయి. మండల పరిధిలోని తాగేటివారిపాలెం, సర్వాయపాలెం, మాతినేని వారి పాలెం, గ్రామాల్లో ఈ పరిస్థితి ఉంది. ఈ గ్రామాల్లో కొన్ని నెలలుగా వీధిలైట్లు పట్టపగలు విద్యుత్ కాంతులను విరజిమ్ముతున్నాయి. సర్వాయపాలెం గ్రామంలో అన్ని వీధుల్లో వీధిలైట్లు పట్టపగలు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి. నిరంతరాయంగా వీధి దీపాలు వెలుగుతుండడంతో ఆ గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మాతినేనివారిపాలెంలో ఉన్న వీధిలైట్లు కూడా నెలలు తరబడి పట్ట పగలు కూడా వెలుగుతున్నాయి. ఆ గ్రామస్తులు సర్వాయపాలెం లైన్‌మేన్ దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదని అంటున్న గ్రామస్తులు ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి నిరంతరాయంగా వెలుగుతున్న వీధి దీపాలకు మరమ్మత్తులు చేపట్టి విద్యుత్‌ను ఆదా చేయాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పగలే వెలుగుతున్న వీధిదీపాలు

ఆనం నామినేషన్‌కు తరలిన నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆత్మకూరు టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నామినేషన్ సందర్భంగా మండల నాయకుల ఆధ్వర్యంలో వాహనాల్లో కార్యకర్తలు ఆత్మకూరుకు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ శాఖమూరు నారాయణ, గంగినేని శ్రీనివాసులు నాయుడు, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు నాయకులు కార్యకర్తలు వెళ్లారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సోమవారం ఆత్మకూరులో నామినేషన్ వేసిన సందర్భంగా మండలంలోని తెలుగు తమ్ముళ్లు మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఆమె మాట్లాడుతూ మండలం నుంచి 3వేలమందికి పైగా నామినేషన్‌కు తరలి వెళ్లారని తెలిపారు. వరికుంటపాడు, ముస్తాపురం, మంచాలపల్లి గ్రామాల నుంచి పాతపాటి మధుసూదన్ రెడ్డి, సోమశిల గ్రామంలో టిడిపి నాయకులు ఉప్పల విజయ్ కుమార్, యోగు పెంచలయ్య ఆధ్వర్యంలో తరలివెళ్లారు. పడమటి ఖమ్మంపాడు గ్రామంలో తెలుగుదేశం నాయకులు లక్ష్మీరెడ్డి, సాంబయ్య నాయుడు, పెంచల నాయుడు, జనసేన నాయకులు ఉదయగిరి రవి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఆనం నినాదాలతో రహదారులు మారుమోగిపోయాయి. ఎక్కడ చూసినా సందడి నెలకొంది. కార్యక్రమంలో టిడిపి నాయకులు, గువ్వల పెంచలయ్య, ముక్కు పుల్లయ్య, పొంగూరు మురళి, సుంకర వెంకట సుబ్బయ్య, పోకల శ్రీనివాసులు రెడ్డి, ముక్కు నాగరత్నం, జంజం నారాయణ, అబ్దుల్ రెహమాన్, ఉదయగిరి శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగు, తాగు నీరందిస్తాం..

ప్రజాశక్తి-మర్రిపాడు

మెట్ట ప్రాంతాలకు సాగు, తాగు నీరందిస్తామని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు సోమవారం మండలంలోని కదిరినేనిపల్లి, నెర్దనం పాడు, పోలిరెడ్డి పల్లి గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనస్వాగతం పలుకుతున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలపై ప్రేమ ఆప్యాయతలు చూపడం వల్ల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. మెట్టప్రాంతంలో భూములు చాలా విలువైనవని తెలిపారు. 2024లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సోమశిల హై లెవల్ కెనాల్ పూర్తి చేసి సాగు తాగు నీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలో ఫ్లోరైడ్ గ్రామాలను గుర్తించి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆత్మకూరు ఎంఎల్‌ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు ఎంపిగా విజయసాయిరెడ్డి పోటీలో ఉన్నారని, వారికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, సర్పంచ్ కటకం నరసింహారావు, సచివాలయ కన్వీనర్ ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి, గుంటుపల్లి రమేష్ ఇండేలా శ్రీనివాసులు రెడ్డి, మన్నే దశరథరామిరెడ్డి, కొండారెడ్డి, రాంకృష్ణారెడ్డి, మైనారిటీ జిల్లా సెక్రటరీ మౌలాలి, జిల్లా సెక్రటరీలు రవీంద్రబాబు, నారాయణ స్వామి, ఏపిలిగుంట, నందవరం, బాట సర్పంచ్‌లు నారాయణ రెడ్డి, రామ్మోహన్, సత్యం, వైసీపీ నాయకులు ఓబుల్ రెడ్డి, ఖాన్ సావాలి, ఒంగోలు బాలకృష్ణా రెడ్డి, సోషల్ మీడియా సుధాకర్, శివ కొండయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపి మేకపాటి

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-సీతారామపురం: సీతారామపురం మండలంలోని సింగారెడ్డి పల్లి పంచాయతీకి చెందిన 50 టిడిపి కుటుంబాలు వైసిపిలో చేరాయి. సోమవారం దుత్తలూరులోని వైసిపి కార్యాలయం వద్ద యువనాయకుడు మేకపాటి అభినవ్‌రెడ్డి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజు, సీతారామపురం వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి అధ్యక్షతన సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సింగాల రమణయ్య, సింగాల వెంకట రమేష్, పానెం సుధీర్ గౌడ్ ఆధ్వర్యంలో టిడిపికి చెందిన 50 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తగా వైసిపిలో చేరిన వారికి వైసిపి ఎల్లవేళలా అండగా ఉంటుందని మేకపాటి అభినవరెడ్డి భరోసా ఇచ్చారు.

14వ వార్డులో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, నెల్లూరు ఎంపి అభ్యర్థిగా వేణుంబాక విజయసాయి రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరుతూ పట్టణంలోని 14వ వార్డులో మేకపాటి విక్రమ్‌రెడ్డి తల్లి మణిమంజరి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, ఎపి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ చిల్లూరు మంజుష ఎన్నికల ప్రచారం పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైస్ చైర్మన్ కోడూరు శ్రావణ్ కుమార్, యువ నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ఇందూరు వెంకట రమణారెడ్డి, యువ నాయకుడు బొమ్మిరెడ్డి తారక్‌నాథ్ రెడ్డి, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య, కొండా స్వరూపా రాణి, మహబూబ్ బాషా, గుడి సంధ్య, నౌషాద్ బేగం, నోటి విజయజ్యోతి, రాజశేఖర్, తుమ్మల త్రివేణి, శివ కోటారెడ్డి, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



నేను క్లీన్‌చిట్, అటు ఛార్జిషీట్:వి.పి.ఆర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డిఎ ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ వేశారు. ఈ మేరకు సోమవారం నెల్లూరులోని కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరి నారాయణన్‌కు 2 సెట్ల నామినేషన్ పత్రాలను అందించారు. వేమిరెడ్డి వెంట టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌లు ఉన్నారు. వి.పి.ఆర్ ఎలాంటి ఆడంబరాలు లేకుండా నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. నామినేషన్ అనంతరం వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని, ప్రత్యక్ష ఎన్నికల్లో తొలిసారి నామినేషన్ వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది నామినేషన్ కార్యక్రమం అనేకంటే నెల్లూరు జిల్లా అభివృద్ధికి శంకుస్థాపన కార్యక్రమం అనొచ్చని వ్యాఖ్యానించారు. నెల్లూరు జిల్లా ప్రజలకు ఏ హామీలైతే ఇచ్చానో.. వాటిని తప్పకుండా నెరవేరుస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం పార్టీనేనని, ఇందులో ఎలాంటి సందేహం వద్దన్నారు. తాను క్లీన్ చిట్ అని, తన ప్రత్యర్థి ఛార్జిషీట్ అని పేర్కొన్నారు.తాను లోకల్ అని, గత కొన్ని సంవత్సరాలుగా ఈ జిల్లాలో అనేక ప్రజా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికే పని

అల్లూరు మండలం ఇందుపూరులో ప్రచారంలో వేమిరెడ్డి

చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపిగా గెలిస్తే పార్లమెంట్‌లో జిల్లా ప్రయోజనాలు కాపాడేందుకు తప్పకుండా కృషి చేస్తానన్నారు. కాబట్టి ప్రజలందరికీ ఒకటే విన్నపమని, ఎంపిగా తనను, ఎమ్మెల్యేలుగా కూటమి అభ్యర్థులందరినీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. అత్యంత నిరాడంబరంగా నామినేషన్ వేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వి.పి.ఆర్ పార్టీ మారిన వెంటనే ప్రజల్లో ఒక చైతన్యం వచ్చిందన్నారు. ఆయన రాకతో టీడీపీలో కేడర్‌కు బలం వచ్చిందన్నారు. జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచేది వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డేనని వివరించారు. రాజకీయాలకు అతీతంగా ఆయన ప్రజాసేవ చేస్తున్నారన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముస్లిములకు ఎంత ప్రాధాన్యత ఇస్తారు అనేదానికి తానే ఒక ఉదాహరణ అని గుర్తు చేశారు. వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి చుట్టం చూపుగా జిల్లాకు వచ్చారన్నారు. వేమిరెడ్డి ఇక్కడ ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ వేమిరెడ్డి గెలుపునకు కృషి చేసి ఓటు వేయాలని ఆకాంక్షించారు.వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో తాను భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. మా ఇద్దరికీ అవకాశం ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏ విషయంలోనైనా ప్రభాకర్‌రెడ్డి నిక్కచ్చిగా ఉంటారని, ఆయన ఆలోచనా విధానం గొప్పగా ఉంటుంద న్నారు. ప్రజలందరూ తప్పకుండా ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రూప్‌కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న నారాయణ దంపతులు

నారాయణ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారా యణ.. .సోమవారం నెల్లూరు నగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయు సందర్భంగా ఆయన తన సతీమణి పొంగూరు రమాదేవి, కుమార్తెలు సింధూర, పొంగూరు, షరణీలు...తన నివాసంలోని స్వామి అమ్మవార్లకు పూజలు చేశారు. అనంతరం నెల్లూరు నగరంలోని సండే మార్కెట్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నామినేషన్ పత్రాలను స్వామివారి పాదాల చెంత ఉంచి పూజలు చేయించారు. అనంతరం...అర్చకులు విజయీభవ అంటూ నారాయణను దీవించారు. మూలాపేట సెంటర్ నుంచి ఎస్‌పి కార్యాలయం వరకు భారీ ర్యాలీలో పాల్గొననున్నారు.

పూజలు చేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

ఆదాల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నామినేషన్ వేసేందుకు బయలుదేరే ముందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి తన ఎన్నికల నామినేషన్ దాఖలు చేసే ముందు ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదాల అనే శుభ నినాదాల నడుమ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆర్‌డిఓ కార్యాలయంకు చేరుకున్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఆరుగురు డిబార్

ప్రజాశక్తి-వెంకటాచలం

విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ అనుబంధ కళాశాలలో సోమవారం నుంచి డిగ్రీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం జరిగిన డిగ్రీ ఐదవ,ఆరవ సెమిస్టర్ పరీక్షల్లో 4788 మంది విద్యార్థులకు గాను 4363 మంది హాజరుకాగా 425 మంది గైర్హాజరైనట్లు వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి పత్రిక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం జరిగిన 8676 మంది విద్యార్థులకు గాను 8171 మంది హాజరు కాగా 505 మంది గైర్హాజరయ్యారు. ఉదయం నెల్లూరులోని జగన్ డిగ్రీ కళాశాలలో ఒకరు కావలిలో జేబీ కళాశాలలో ఒకరు మధ్యాహ్నం నాయుడుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకరు కావలిలోని జేబీ కళాశాలలో ఇద్దరు నెల్లూరులోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ఒకరు మొత్తం ఆరుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు తెలిపారు.

ప్రజల అభివృద్ధే ధ్యేయం

నెల్లూరు నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

గత ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధే తనను గెలిపిస్తుందని నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. నెల్లూరు ఎంపి అభ్యర్థిగా తాను, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖలీల్ మీ ముందుకు వచ్చామని తమను ఆశీర్వదించాలన్నారు. నెల్లూరు సిటి నియోజకవర్గంలోని 3వ డివిజన్ శ్రీలక్ష్మి నగర్‌లో ఎన్నికల ప్రచారంలోఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ సంక్రాంతి అశ్వనీ, నూడా చైర్మన్ ముక్కాల ద్వారకా నాథ్, ఆనం జయకుమార్ తదితరులు పాల్గొన్నారు. వైసిపి లౌకిక వాద సెక్యులర్ పార్టీ అని ?తమ పార్టీకి అన్ని కులాలు,మతాలు సమానమేనన్నారు. యునిఫమ్ సివిల్ కోడ్ విషయంలో చంద్రబాబు తన వైఖరి స్పష్టం చేయాలని సవాల్ చేశారు. కూటమిలోని బిజెపి-జనసేన- టిడిపిలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు.జగన్‌పై కేసులు పెట్టిన కాంగ్రెస్ పార్టీ.. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అభ్యర్థులను నిలబెట్టి కూటమికి సహకరిస్తుందని మండిపడ్డారు.ఈ ఎన్నికల్లో తాను, ఖలీల్ పేద బడుగు బలహీన వర్గాల ప్రతినిధులుగా పోటి చేస్తుంటే...టిడిపి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణ పెత్తందా రుల ప్రతినిధులుగా పోటీ చేస్తున్నా రన్నారు. ఈ ఎన్నికల్లో జరుగుతోంది క్యాష్ వార్ అన్న చంద్రబాబు మాటలు వింటే భారీ మొత్తాల్లో క్యాష్ తో దిగిన టీడీపీ అభ్యర్థులు జనాదరణ లేక ఓడిపోవడానకి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. మొన్ననే 74 సంవత్సరాలు నిండిన చంద్రబా బుకు ఇది చివరి ఎన్నికలని తెలిపారు. అనుభవ రాహిత్యం ఉన్న అతని కు మారుడు లోకేష్‌ను అందలం ఎక్కించాడానికి ప్రయత్నం చేస్తున్నా రన్నారు. బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం జగన్ పని చేస్తున్నాం న్నారు. వైసిపి ప్రజా సేవకులైన వాలంటీర్ల హక్కులను కాపాడుతుం దన్నారు. నగరంలోని 3,4,5 వార్డుల మీదుగా మైపాడుకు రూ.9 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అదే విధంగా ఈ వార్డులోని సింహపురి కాలనీ, మున్సిపల్ స్కూలు సమీపంలోని డ్రెయిన్ల మరమ్మతులు పూర్తి చేస్తే 100కు పైగా కుటుంబాలకు పారిశుధ్య సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మైపాడు రోడ్డు వేసినప్పటికీ ఇక్కడి డ్రెయిన్లు, ఫుట్ పాత్ ల నిర్మాణం పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయ న్నారు. కేంద్రం ఇప్పటికే మంజూరు చేసిన రూ.5 కోట్లతో మురుగు నీటి పారుదల కాల్వల నిర్మాణం పూర్తిచేయొచ్చని అభిప్రాయ పడ్డారు.ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు పాల్గొని విజయవతం చేశారు..

పలుచోట్ల రోడ్లు అధ్వానం..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లాలోని పలు మండలాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. అధికారులు నిద్రావస్థలో ఉన్నారు. కొడవలూరు, కోవూరు, విడవలూరు, ఆత్మకూరు, వింజమూరు, దుత్తలూరు, పలు మండలాల్లో రోడ్లు గుంతలమయంగా ఉన్నాయి. సంబంధిత అధికారులు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జిజెరావు పేర్కొన్నారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండటం వలన ప్రమాదాలను నివారించొచ్చని తెలిపారు. ముఖ్యంగా మహిళలు గృహాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలపై నిరంతరం పర్యవేక్షణ కలిగి అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్టులో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక విభాగం నిరంతరం పనిచేస్తూ ఉంటుందని పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక సిబ్బంది పలు విన్యాసాలను ప్రదర్శించింది అగ్ని ప్రమాదం నివారణ ఎలా ఎదుర్కొనాలి వంటి వాటిని ప్రదర్శన ద్వారా ఉద్యోగులు కార్మికులకు వివరించారు.కార్యక్రమంలో ఉమేష్ అభయంకర్, సి ఓ ఓ రాజన్ బాబు, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, ఫైర్ సేఫ్టీ హెడ్ జి.రాజేంద్రనాథ్, ,వివిధ విభాగాలు హెచ్ఒడిలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేస్తామని ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. సోమవారం ప్రపంచ ఎర్త్ డే సందర్భంగా ఈ హెచ్‌ఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పోర్టులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని పోర్టులో పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. మొదటిసారి 1970 ఏప్రిల్ 22న ఎర్త్ డే నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ పర్యావరణం పరిరక్షణతోనే భూమి మనుగడ ఉంటుందని తెలిపారు. 2024 థీమ్ గా ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ అనే అంశంపై పలువురు ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా భూమిలో కలిసిపోయి వాటిని వినియోగించాలన్నారు. మనమందరం భూమిని సురక్షితంగా ఉంచుదామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పోర్టు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

మంత్రి 'కాకాణి' నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి నియోజకవర్గం అభ్యర్థి స్థానానికి వైసీపీ తరఫున సోమవారం కాకాణి గోవర్ధన్ రెడ్డి తన నామినేషన్‌ను దాఖలు చేశారు. కాకాణి ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆర్.ఓ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం రెండు నామినేషన్ సెట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసుకు అందజేశారు. అదేవిధంగా కుమార్తె కాకాణి పూజితరెడ్డి ఆమె పేరిట మరో రెండు నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నిబంధన గురించి ఆరో.ఓ కాకాణికి తెలియజేశారు. అనంతరం మరో ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూల చంద్రశేఖర్ నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులుగా పూల చంద్రశేఖర్, తీగల భాస్కర్, పినిశెట్టి శ్రీహరి, కోసూరు నారాయణ నామినేషన్లు దాఖలు చేశారు.

మాగుంట విజయబాబు మృతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంపి మాగుంట సుబ్బిరామిరెడ్డి కుమారుడు మాగుంట విజయబాబు(55) సోమవారం తెల్లవారుజామున నెల్లూరు నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తెల్లవారు జామున గుండెపోటు రావడంతో స్థానిక అపోలో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. గత కొంత కాలంలో సుగర్ వ్యాధితో బాధపడ ఎతున్నట్లు తెలిపారు. ప్రముఖ కాంగ్రెస్ పార్టీనేత, ఎంపిగా మాగుంట సుబ్బరామిరెడ్డి పనిచేశారు. నక్సల్ కాల్పుల్లో ఆయన మృతి చెందారు. ఆయన సతీమణి మాగుంట పార్వతమ్మ కావలి ఎంఎల్ఎగా పనిచేశారు. వారికి ఏకైన సంతానం మాగుంట విజయబాబు. ఆయనకు ఒకే కుమారుడు. మాగుంట సుబ్బరామిరెడ్డి, ప్రస్తుతం ఆయన విదేశాల్లో వ్యాపారాలు చేస్తున్నారు. మంగళవారం స్వదేశానికి చేరుకున్న తరువాత నగరంలోని సరస్వతినగర్ లోని మాగుంట ఇంటి నుంచి అంతిమయాత్ర సాగుతుందని సన్నిహితులు తెలిపారు. సాయంత్రం 4.45 గంటలకు పెన్నా తీరం వద్ద బోడిగాడి తోటలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు. ఆయన భౌతిక కాయానికి నగరంలోని పలువురు సందర్శించి నివాళి అర్పించారు.

మాగుంట విజయ్‌బాబు (ఫైల్)

ప్రజాసమస్యల పరిష్కారమే 'సిపిఎం' లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా చేసుకొని, వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు, పోరాటాలు సిపిఎం చేస్తుందని సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ అన్నారు. సోమవారం నగరంలోని కోటమిట్ట ప్రాంతంలో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గతంలో సిపిఎం చేసిన పోరాటలు, ఉద్యమాలు వాటి ఫలితంగా సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న తన ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అదే విధంగా కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్యలో విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందని, అందులో భాగంగానే సిఎఎ చట్టాన్ని అమలు చేస్తున్న ప్రకటించడం, మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్‌ను ఎత్తివేస్తామంటూ ప్రకటలు చేయడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో అధికారంలోని బిజేపిని ఓడించాలని, అందుకు పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న కొప్పోలు రాజు ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య, కత్తి శ్రీనివాసులు, మహిళా నాయకురాలు షేక్ రెహనా బేగం, వ్యవసాయ సంఘం నాయకులు ఎం.పుల్లయ్య, స్థానిక శాఖ నాయకులు హుమయూన్, తదితరులు పాల్గొన్నారు.

40వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మూలం రమేష్

పలుడివిజన్లల్లో సిపిఎం ముమ్మర ప్రచారం

పలు డివిజన్లల్లో సిపిఎం శ్రేణులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. 11,13,14,15,40,42,52 ,53 ఆయా డివిజన్ల శాఖల ఆధ్వర్యంలో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తున్న ఇండియా కూటమి అభ్యర్థులైన మూలం రమేష్ ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం, మాజీ కలెక్టర్ కొప్పోలు రాజు ఎన్నికల గుర్తు హస్తం లపై ఓట్లు వేసి గెలిపించాలంటూ ముమ్మరంగా ప్రచారం చేశారు. 52,53 డివిజన్లలో మహిళా శాఖసభ్యులు కత్తి పద్మ, కొండ ప్రసాద్, బత్తల కృష్ణయ్య, పాటల శీనయ్య, కిన్నెర కుమార్, మాల కొండయ్య ఎస్కె ఖలీల్, బాషా, గోపాల్, ఖాజావలి, ఎగ్ బాల్ మోహన్ పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

'పది' ఫలితాల్లో జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఆయా పాఠశాలల కీర్తిని చాటారు. ఎక్కువ మంది ఎక్కువ పాఠశాలల ఉత్తీర్ణత శాతం పెంచాయి. ఈ ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులను కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ అభినందించారు.

సత్తాచాటిన పలు పాఠశాలల విద్యార్థులు

91 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుడ్లూరు : ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 91శతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ గోవర్ధన్ తెలిపారు. గుడ్లూరు. చేవూరు. బసిరెడ్డిపాలెం. చిన్నలాటరపీ కేజీబీవీ పాఠశాలల్లో మొత్తం 184 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 160 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. శ్రీ చైతన్య అభ్యుదయ పాఠశాలల్లో 105 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా నూట నాలుగు మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అభ్యుదయ పాఠశాలకు చెందిన పి గిరీష్ 586 మార్కులు సాధించి మండల స్థాయలో ప్రథమ స్థానంలో నిలిచారు. ,సిహెచ్ భవ్య 576, వేద వైష్ణవి 574 మార్కులు సాధించి సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ సోమానాయుడు తెలిపారు. సోమవారం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. లింగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 90 మంది పరీక్షలు రాయిగా 89 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు తెలిపారు. దేవూరి కిషోర్ 579 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. కె. నవ్య శ్రీ 575 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. 37 మంది విద్యార్థులకు 500 పైన మార్కుల వచ్చినట్లు ఆయన తెలిపారు. మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 28 మంది పరీక్షలు రాయిగా 27 మంది పాసైనట్లు ప్రధానోపాధ్యాయులు కె.సూర్య ప్రకాష్ రావు తెలిపారు. కేతినేని భవ్య 569 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించింది. పెరుగు లక్ష్మీ భావన 555 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. 12 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించినట్లు తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎం. హఫ్తార్ తెలిపారు. పరీక్షకు48 విద్యార్థులు హాజరవ్వగా 48 మంది ఉత్తీర్ణత సాధించారు.లోమడ కళ్యాణ్ రామ్ 579 మార్కులతో ప్రథమ స్థానం,మాదాల మదుకిరణ్ 560 మార్కులతో ద్వితీయ స్థానం, రామణ ఈశ్వర్ 557 మార్కులతో తతీయ స్థానం సాధించారు.28 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారని తెలిపారు.

కళ్యాణ్ రామ్

మధు కిరణ్

'సాయి సిద్ధార్ధ విద్యార్థుల విజయం'

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని పోకూరులోని సాయి సిద్ధార్ధ హై స్కూల్ విద్యార్థులో 'పది'లో మంచి ఫలితాలు సాధించారు. సోమవారం విడుదైలన ఫలితాల్లో ఆ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఆ స్కూల్ కరస్పాండెంట్ తెలిపారు. జి హేమలత 590 మార్కులు, సాధించింది. కోటేశ్వరరావు 589, మణికుమార్ 589 జస్వంత్ మార్కులు కనబరిచారు. ఈ సందర్భంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులను సాయి సిద్ధార్ధ స్కూల్ కరస్పాండెంట్ తాటి కొండ మాధవరావు విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు.

జి హేమలత

జి జస్వంత్

మణికుమార్

కోటేశ్వరరావు

సత్తాచాటిన శేషు స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో 592 మార్కులతో శేషు స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. సనా సమ్రిన్ 592/600 మొఘల్ తస్నీమ్ 589/600,శ్రావణి 571/600 ,నాజ్విని 564/600,చరణ తేజ 561/600 , రిషిత 560/600, శరత్ 559/600, లలితా గాయత్రి 557/600, సుహాస 550/600 మార్కులు సాధించారు. ప్రతిభకనపరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ శేషు అభినందించారు. 500 పైగా మార్కులను 14 మంది సాధించారు. ఇంతటి ఘనత సాధించేందుకు కషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-కందుకూరు : కోటారెడ్డి నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూలు నేడు ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య హైస్కూల్లో చదువుతున్న విద్యార్థి ఎండ్లూరి చరణ్ 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించి కందుకూరు టౌన్ ఫస్ట్ గా నిలిచాడు. పరీక్షకు హాజరైన మొత్తం విద్యార్థులలో 100 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 590 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు ఇద్దరు ఉన్నారన్నారు. 580 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 15 మంది, 570 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 26 మంది, 560 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 42 మంది, 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 49 మంది 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 83 మంది. ఉన్నారన్నారు. శ్రీ చైతన్య హైస్కూల్లో ప్రకటించిన పది పరీక్షా ఫలితాల్లో కందుకూరు టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థి ఎండ్లూరి చరణ్ కు ఏర్పాటు చేసిన అభినందన సభకు డైరెక్టర్ సీమా మేడం, ఎజిఎం డాక్టర్ అంజయ్య, అర్ఐ అనిల్ కుమార్, కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు , ప్రిన్సిపల్ బి.సురేష్, అకడమిక్ డీన్ జి బ్రహ్మయ్య , 10వ తరగతి ఇన్‌ఛార్జులు మోహన్ రావు, శివయ్య పాల్గొన్నారు.

ప్రతిభ కనపరిచిన విద్యార్థులు అభినందిస్తున్న దృశ్యం

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-కందుకూరు : పామూరు రోడ్డులోని బి.అర్ .ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూలు విద్యార్థులు సోమవారం వెలువడిన పదోతరగతి పరీక్షా ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు వెల్లడించారు. యన్‌సాయి చరణి - 595/600,వై దీపిక షైలీ 593 , యు వెరోనిక 593,యల్ లిఖిత సాయిశ్రీ (591) కె సార్ధిక -(591) యస్ త్రిషగ్న (591)వి హర్ష వర్ధన్ (590) సాయి గీతిక (590),భాను తేజశ్రీ (590) 550 పైగా మార్కులు సాధించినవారు (90), 500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు (161). ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను అభి నందించారు. అభినందించివారిలో చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు,కాలేజ్ డైరెక్టర్ బి.నరేంద్ర బాబు ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

శ్రీ సాయి హైస్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి- ఉలవపాడు

ఉలవపాడులో పదో తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు విజయభేరీ మోగించారు. పాఠశాలకు చెందిన తల్లి శెట్టి. హేమశ్రీ విద్యార్థిని భీమవరం 596 ,శ్రీరూప విద్యార్థిని కరేడు పంచాయతీ టెంకాయ చెట్ల పాలెం 593 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొని రావటం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ, జాలిరెడ్డి, తెలిపారు.

శ్రీ నేతాజీ విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : పదో తరగతి ఫలితాల్లో శ్రీ నేతాజీ (ఎంఎస్ఆర్) పైలెట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. షేక్ సాయి కిరణ్ 595/600, కె .షిరిడీ కర్ 586/600, ఎం.వి దిలీప్ 583, ఎస్‌ఖె మహమ్మద్ ఫరీద్ 583 జె అక్షిత్ సాయి 582 కెవి నవ్వే యాదవ్ 581 డి యశస్విని 580 డివిఎస్. మోహిత్ 580 మార్కులు సాధించారు. 70 మంది విద్యార్థులు 500 పైగా మార్పులు సాధించి ఇంతటి ఘనవిజయం సాధించిన చిన్నారులను పాఠశాల కరస్పాండెంట్ విద్యా రత్నం ఎంబి నేతాజీ సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల తరపున పది రపీక్షలకు మొత్తం 125 మంది విద్యార్థులు హాజరుకాగా 125 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు పాఠశాల ప్రెసిడెంట్ వేదవతి సుబ్బారెడ్డి డైరెక్టర్లు కె నరేందర్ రెడ్డి సి .ఎస్ .సుబ్రామ్, అలేఖ్యరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ జివి .సుధా, వైస్ ప్రిన్సిపాల్ కె .స్పందన పాఠశాల హెడ్మాస్టర్ ఎస్‌వి.ఎల్ .నరసింహారావు ఉపాధ్యాయులు ఉన్నారు.